అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | సోమవారం 5 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# రైతులకు అండగా వైసీపీ



- అకాల వర్షాలతో అపార నష్టం
- రైతులకు బాసటగా వైఎస్సార్‌సీపీ
- వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి
- అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించండి
- రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోయింది

అంకుశం ప్రత్యేక ప్రతినిధి **గుంటూరు**

ఏపీలో అధికార యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉందని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం సరైన చర్యలేవీ చేపట్టలేదని వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఏపీలో అకాల వర్షాలపై పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, ముఖ్యనాయకులతో సోమవారం వైఎస్ జగన్ టెలికాన్ఫరెన్స్ - మిగతా3లో

# అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది

- ఆ రెండు దేశాలు సహకార స్ఫూర్తితో సమస్యలను పరిష్కరించుకోవాలి
- భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరం
- ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా
- "కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడు కు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. "నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నాను" అని పోస్టు చేశారు. - మిగతా3లో

# వియత్నంతో సరితూగే పోరాటం ప్రపంచంలో ఎక్కడా లేదు

- ఆ దేశ వీరోచిత ఉద్యమం స్ఫూర్తిదాయకం
- వియత్నాం పునరేకీకరణ 50వ వార్షికోత్సవ వేడుకులకు హాజరు కావడం గర్వకారణం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ




(అంకుశం, అమరావతి, మే 5):

వియత్నంతో సరితూగగల పోరాటం ప్రపంచంలో ఎక్కడా జరగలేదని, ఆ దేశ వీరోచిత ఉద్యమం స్ఫూర్తిదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కొనియాడారు. నేడు ఏకైక కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వంగా అన్నింటా వియత్నం విరజల్లుతోందని, విద్యా, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో ఎంతో విశిష్టత సాధించిందని, నాడు అగ్రరాజ్య అమెరికా దేశాన్ని - మిగతా2లో

# ఏడాదిలో ఐదు లక్షల ఉద్యోగాలు

- ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రభుత్వ పథకాలు
- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రభుత్వ పథకాల అమలు తీరును మెరుగు పర్చేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంతృప్తి, ప్రభుత్వ సేవలను ఎంత మెరుగ్గా ప్రజలకు అందించబడుతున్నాయి అనే ఆలోచనతో - మిగతా3లో




# ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయాలి





- ముఖ్యమంత్రిగా చంద్రబాబే స్వయంగా ప్రత్యేక చొరవ చూపాలి
- దీక్షలో పాల్గొన్న మచ్చా రామలింగారెడ్డి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ ఇతర ప్రజా సంఘాలు
- ఆర్డీటీ అంటే స్వచ్ఛంద సంస్థ కాదు.. ఇక్కడి ప్రజల భావోద్వేగం
- ఆర్డీటీని కేంద్రం మతం కోణంలో చూడొద్దని విజ్ఞప్తి
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి
- అనంతపురం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం

2



# కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

- విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాల అమ్ముతున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం దగ్గర ధర్నా
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి



**అంకుశం న్యూస్ అనంతపురం అర్బన్:: ఏప్రిల్ 5:** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు ఫీజుల దోపిడి పుస్తకాల వ్యాపారం అరికట్టాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డి ఈ ఓ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ ఇప్పుడు చేసుకుంటే ఒక ఫీజు జూన్లో చేసుకుంటే మరొక ఫీజు అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి లక్షల రూపాయలు దండుకుంటు -న్నారని మండిపడ్డారు, ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు కాకుండా విద్యార్థులలో బేధాలు ఉండే విధంగా చదువుకున్న వాడికి ఒక గ్రూపు తక్కువ చదువుకున్న వారికి ఒక గ్రూపు అంటూ టెక్నో సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ ఎంపీఎల్ ఒలంపియాడ్ ఇలా రకరకాల గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసి ఒక గ్రూపుకు ఒక్కొక్క ఫీజు రూపాన వసూలు చేస్తున్నారని మండిపడ్డారు,, ఒకటవ తరగతికి 70 వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు,, ప్రభుత్వానిబంధనలకు విరుద్ధంగా విద్యాసంవత్సర పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ నిబంధన తుంగలో తొక్కుతూ పుస్తకాలు 9000 నుంచి 15వేల రూపాయల వరకు ఒక తరగతికి విక్రయిస్తున్నారని మండిపడ్డారు, పుస్తకాల వ్యాపారంతో పాటు స్టేషనరీ వ్యాపారం కూడా చేస్తున్నారని పేర్కొన్నారు,, జిల్లాలో చాలా విద్యాసంస్థలు అద్దె అపార్ట్మెంట్లలో నిర్వహిస్తూ అనుమతులు లేకుండా కనీసం విద్యార్థులకు ఆహారల దాకరమైనటువంటి వాతావరణం లేకుండా క్రీడా మైదానం లేకుండా సరైన వసతులు లేకుండా విద్యాసంస్థలు నిర్వహిస్తూ కేవలం ఫీజులు వసూలు చేయడమే ధ్యేయంగా చేస్తున్నారని మండిపడ్డారు,, ఈ సందర్భంగా హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు తరుణ్ వరుణ్ థౌకిర్ హర్షద్ ఆశిష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు నియోజకవర్గానికి మార్కెట్ యార్డ్ తీసుకొస్తాం





- అటోనగర్ లో మార్కెట్ యార్డ్ కార్యాలయం ఏర్పాటు చేస్తాం
- నూతన మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం మే 5:** రాప్తాడు నియోజకవర్గానికి త్వరలో మార్కెట్ యార్డ్ తీసుకొస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నూతన మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులతో ఆమె ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బోయపాటి సుధాకర్, వైస్ ఛైర్మన్ గంగులకుంట కృష్ణయ్యతో పాటు 15మంది డైరెక్టర్లు హాజరయ్యారు. సభ్యులంతా ఎమ్మెల్యే సునీతను ఘనంగా సత్కరించారు. తమకు ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం అనంతపురం మార్కెట్ యార్డ్ పరిధిలో పని చేస్తున్నామని.. త్వరలో మన నియోజకవర్గానికి మార్కెట్ యార్డ్ తీసుకొస్తామని చెప్పారు. ఇప్పటికే గొందిరెడ్డిపల్లి వద్ద 50ఎకరాలు పరిశీలించామని.. ఈ విషయాన్ని రెవెన్యూ, ఇన్ ఛార్జి మంత్రులు, మార్కెటింగ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అది మంజూరైన వెంటనే అత్యాధునిక సదుపాయాలతో మార్కెట్ యార్డు ఏర్పాటు చేసు కుందామని చెప్పారు. అక్కడే అన్ని కార్యకలాపాలు ఉండేలా చూస్తామని చెప్పారు. పశువులు, గొర్రెల సంతలు, రైతులు పండించిన పంటల విక్రయ కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో మార్కెట్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేస్తామని.. ఆటో నగర్ లో స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న 15మందిలో సగం మంది మహిళలకు అవకాశం దక్కిందన్నారు. ఏవైనా సమావేశాలు జరిగితే మహిళా డైరెక్టర్లంతా హాజరు కావాలని.. మీ స్థానంలో మీ భర్తలు హాజరు కాకూడదన్నారు. మీకిచ్చిన పదవులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. పార్టీకోసం ఎంతో మంది కష్టపడ్డారని.. దాని ఫలితంగానే ఇంత మెజార్టీ వచ్చిందన్నారు. ఇప్పటి వరకు కొంతమందికి పదవులు వచ్చాయని.. మిగిలిన వారు తమకు పదవులు ఇవ్వలేదని అసంతృప్తి చెందవద్దని.. త్వరలోనే అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఎవర్నీ విస్మరించే పరిస్థితి ఉండదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు....

## సూర్య ప్రభ, చంద్రప్రభ వాహనాలలో ఊరేగిన ధర్మవరం చెన్నకేశవుడు..



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 5:** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు రెండవ రోజు దాతలు, భక్తాదులు, ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు.
ఈ సందర్భంగా ఉదయం సూర్యప్రభ వాహనమునకు అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు ,చక్రధర్ లు వేదమంత్రాలు ,మంగళ వాయిద్యాలయం ప్రత్యేక అర్చనలు, పూజలు చక్కటి అలంకరణ గావించారు. ఈ సూర్యప్రభ వాహనానికి ఉభయ దాతలుగా బుద్ధికి నారాయణప్ప, బండ్లపల్లి వెంకట జయప్రకాష్ ,అంబటి సతీష్ ,కట్ట భాగ్యమ్మ అండ్ సన్స్, అన్నం లక్ష్మీనారాయణ, నీలయ్య గారి పని కుమార్ కుటుంబ సభ్యులు, నాగ సుబ్బమ్మ అండ్ సన్స్, కోటం కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు, సుందరేషన్ వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం చంద్రప్రభ కు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉభయ దాతలుగా ఆర్.వెంకటేశ్వర ప్రసాద్, గుద్దిటి నారాయణప్ప, సౌందర్యలహరి ,సరసా దత్త మూర్తి వ్యవహరించారు. అనంతరం వీరి పేరిటన ప్రత్యేక పూజలు చేసి , వారిని చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. తదుపరి పట్టణ పురవీధుల గుండా ప్రత్యేకమైన వాహనంలో స్వామివారు ప్రజల దర్శనార్థం ఊరేగించారు. ఈ సందర్భంగా అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు పట్టణ పుర ప్రముఖులు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్డిటిని కాపాడుకుందాం
# అనంతను రక్షించుకుందాం







- పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ఉద్యమం జరగాలి
- అన్ని వర్గాలను సమీకరించాలి
- జేఏసీ రిలే నిరసనలో మచ్చా రామలింగారెడ్డి ఆర్ డి టి పరిరక్షణ ఫోరం కన్వీనర్ రాష్ట్ర అధ్యక్షులు ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

**అంకుశం న్యూస్ అనంతపురం మే 5:** అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యక్రమాలు ఏతావితిగా నడిచేందుకు ఆర్డిటిని కాపాడుకునేందుకు అందరూ ఉద్యమించాలని పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆర్డిటిని అందరం కలిసి పోరాడి నిలబెట్టుకోవాలని ఆర్డిటి పరిరక్షణ ఫోరం కన్వీనర్ ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి పిలుపునిచ్చారు అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఫాదర్ ఫెదర్ విగ్రహం దగ్గర ఎస్టీ, ఎస్సీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సేవ్ ఆర్డిటి నిరాహార దీక్షలకు ఆయన మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూఅనంతపురం జిల్లాకే వరంగా నిలిచి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అండగా నిలిచిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సమస్తను కలిసికట్టుగా కాపాడుకోవాలని ఆర్డిటి పరిరక్షణ సమితి కన్వీనర్ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు సాకే హరి అధ్యక్షత వహించి నాయకత్వంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష కు సంఘీభావంగా తెలుపుతూ పిలుపునిచ్చారు అనంతపురం జిల్లాలో క్రీడాభివృద్ధికి విద్యారంగానికి గ్రామీణ ప్రాంతాల పేద వర్గాలకు అండగా నిలిచి అభివృద్ధి చేయటంలో విశేష కృషి చేసిన ఆర్డిటి ని అభినందించడం పోయి సమస్తను పాతాళంలోకి తొక్కడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు జాతీయ పార్టీలు ప్రాంతీయ పార్టీలు వివిధ ప్రజా సంఘాలు నాయకులు ప్రస్తుతం స్పందించడం జరుగుతోందని ఈ ఉద్యమం గత వారం నుంచే మొదలు పెట్టామని పేర్కొన్నారు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డిని ఈ ఉద్యమానికి మద్దతు తెలిపే విధంగా అనంత వెంకటరామిరెడ్డి ఈ ఉద్యమాన్ని ముందుకు పోవడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసే విధంగా ఉద్యమం చేపట్టాలని కోరారు అనంతరం నిరాహార చేస్తున్న సాకే హరి చామలు రాజగోపాల్ సిద్ధారాచర్ల సర్పంచ్ రామాంజనేయులు వివిధ దళిత సంఘాల నాయకులను అభినందించారు ఉద్యమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్డిటి నుంచి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఉద్యమంలోకి రావడానికి తమ వంతుగా కృషిచేసి ఉద్యమాన్ని గ్రామీణ ప్రాంతాలకు తీసుకుపోయే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఆర్ డి టి సంస్థ లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యవస్థ అభివృద్ధి ఆగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు వంకదారు వెంకటకృష్ణ అనిల్ కుమార్ రిటైర్డ్ ఉపాధ్యాయులు రామన్న కుళ్లాయి స్వామిదళిత నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబు పర్యటనలో
# ఎటువంటి లోపాలు ఉండకూడదు

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశం





**అంకుశం న్యూస్అనంతపురం, మే 05 :** అనంతపురం జిల్లాలో ఉరవకొండ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో సోమవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులతో రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం చేపట్టే ఏర్పాట్లను మ్యాప్ ద్వారా మంత్రికి జిల్లా కలెక్టర్ పూర్తిగా వివరించారు. ఎక్కడ హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలించాలి, హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేయాలి, సభ ఎక్కడ పెట్టాలి, ఇతర ఏర్పాట్లు, తదితర అన్ని వివరాలను మంత్రి ఆరా తీశారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ నాగరాజు, ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్డీఓ ఎస్ఆర్బీఎస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకసభ్యుడు, మాజీ ఎమ్మెల్యే మూలా రెడ్డి విగ్రహా ఆవిష్కరణ ఏర్పాట్లును పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే05:** రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామంలో మే 8వ తారీఖున జరగబోయే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకసభ్యులు, మాజీ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి గారి జయంతి సందర్భంగా వారి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లును పరిశీలించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మే 8వ తారీఖున జరగబోయే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకసభ్యులు,మాజీ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి జయంతి సందర్భంగా అనపర్తి నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో పెద్ద ఎత్తున జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుంది.అదే రోజు సాయంత్రం రంగంపేట మండలం దొడ్డిగుంటలో శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ చేయడ%శ్% జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ , సీనియర్ టిడిపి నాయకులు చినరాజప్ప, బుచ్చయ్య, యనమల రామకృష్ణుడు,బిజెపి నాయకులు, జనసేన ఎమ్మెల్యేలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు,సీనియర్ నాయకులు, కూటమి నాయకులు పాల్గొంటారు.

## అమెరికా టెక్నాలజీ అనపర్తి కి దిగుమతి పేదలకు అందుబాటులో టెక్నాలజీ వైద్యం-డాక్టర్ తేతలి దంపతులు

అత్యాధునిక కంటి వైద్య టెక్నాలజీని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడమే మా లక్ష్యం - యువనేత్రవైద్యులు




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 05:** అత్యాధునిక కంటి వైద్య టెక్నాలజీని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడం తో సామాన్య ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా నారాయణరెడ్డి కంటి ఆసుపత్రి యాజమాన్యం తేతలి సత్యనారాయణరెడ్డిగారి కుమారుడు డాక్టర్ తేతలి వెంకట్రామిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కంటిలో మసకబారిన లెన్స్ను తీసివేసి, ఆ స్థానంలో కృత్రిమ లెన్స్ను అమర్చే శస్త్రచికిత్సే కెటారాక్ట్ సర్జరీ అని, అది అమెరికాలో నెంబర్ 1 గా ఉన్న ఆర్గోస్ ఆప్టికల్ బయోమీటర్ ద్వారా కటారాక్ట్ శస్త్రచికిత్సలో అవసరమైన లెన్స్ పవర్ను ఖచ్చితంగా లెక్కించవచ్చని, ప్రస్తుతంలోఉన్న మెషిన్స్ కంటే ఈ ఆర్గోస్ ఆప్టికల్ బయోమీటర్ అత్యధునిక మైనదని,ఈ ఆర్గోస్ బయోమీటర్ అత్యాధునిక స్వెప్ట్ సోర్స్ ఓక్ట్ టెక్నాలజీ ఉపయోగిస్తుందని, ఈ మెషిన్ను అమెరికా నుంచి నారాయణ రెడ్డి కంటిఆసుపత్రి అనపర్తికి దిగుమతి చేసుకున్నామని, ఇప్పటి వరకూ ఈ మెషిన్ ఢిల్లీ,ముంబై, బెంగళూరు, హైదరాబాద్ లాంటి పెద్ద నగరాలలో మాత్రమే అందుబాటులో ఉందని ఇప్పుడు ఇదే టెక్నాలజీ అనపర్తిలో అందుబాటులోకి తెచ్చామని అన్నారు. అత్యాధునిక కంటి వైద్య టెక్నాలజీని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడమే మా ఉద్దేశమని అన్నారు.

## జాబ్ మేళాను నిరుద్యోగ

# యువత సద్వినియోగం చేసుకోండి

**– జాబ్ మేళా పోస్టర్లను విడుదల చేసిన మంత్రి సవితమ్మ**

**అంకుశం ప్రతినిధి పెనుకొండ : మే 5:** శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలోనినిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని మంత్రి సవితమ్మ అన్నారు. ఈ నెల 13 వతేదీన పెనుకొండ లోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో మెగా జాబ్ మేళాను ప్రారంభిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ జాబ్ మేళాలో పలు కంపెనీలో పాల్గొని దాదాపు2000 మందికి కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. మెగా జాబ్ మేళాలో Techmahindra, EdubridgeIndia ( Capgemini), Hyundai Motors, Tata electronics, JY Software Solutions, ఫ్లిప్ కార్ట్, హెటేరో డ్రగ్స్ ,wipro , genpact,Techwish software, Dr Reddy%µ%s, Joyalukkas , కియా మోటార్స్, ముతూట్ ఫైనాన్స్, Quess Corp , Green tech ,Vetro techsoft solutions , Allsec టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ, Beets L soft solutions, Empowerment solutions, Adecco solutions,Agile airport services,igneous IT pvt solutions,Amaraja batteries,KML ,Threads IT Pvt Ltd,AIL Dixon , లాంటి 50 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /M. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 50 వేల వరకు జీతం



ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9966682246, 7981541994,9398811689, ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియచేసారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపిన మంత్రి సవితమ్మ

## గుంతకల్లు నియోజకవర్గ నికి

# సాగు నీటి సమస్యలు పరిష్కరించండి





**పరిష్కరించాలని మంత్రి పయ్యావుల కేశవ్ ను వినతిపత్రం సమర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్**

**అంకుశం న్యూస్ గుంతకల్ మే 5:** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం లో సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు సిపిఐ పార్టీ విజ్ఞప్తి చేసిందిఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ, గుంతకల్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని అనంతపురంలో వారి నివాసంలో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల కామ్రేడ్ డి. జగదీష్, రైతు సంఘం నాయకులు మందాలప్ప, పులగుట్టపల్లి జయరాముడు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి. రాము రాయల్ , మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు గారు కలిసి ఈ సందర్భంగా మాట్లాడుతూ హంద్రీనీవా కాలువకు గుంతకల్ ముఖం ద్వారం లాంటిది. అనంతపురం జిల్లాలో కాలువ ప్రవేశించాలంటే గుంతకల్ మీద గాని పోవాలి. కానీ గుంతకల్ నియోజకవర్గం లోని వ్యవసాయ భూములకు హంద్రీనీవా కింద ఆయకట్టుకు నీరు కేటాయించబడలేదు. కేవలం పాత కొత్త చెరువు, వైటీ చెరువులకు మాత్రమే నీరు వదులుతున్నారు. వీటివలన కేవలం 1500 ఎకరాలకు మాత్రమే ఆయకట్టు ఉన్నది. గుంతకల్లుకు చుట్టుప్రక్కల గల పత్తికొండకు 11,719 ఎకరాలకు, దేవనకొండకు 45,396 ఎకరాలకు వజ్రకరూరుకు 7,050 ఎకరాలకు ఉరవకొండకు 6,577 ఎకరాలకు, విడపనకల్లు13,137 ఎకరాలకు బెలుగుప్పకు 35,299 ఎకరాలకు, హంద్రీనీవానుండి ఆయకట్టును ప్రతిపాదించబడినది. కానీ గుంతకల్ కు 1500 ఎకరాలకు మాత్రమే హంద్రీనీవా నీవా నీటిని కేటాయించారు. రాగులుపాడు నుండి కాలువ ద్వారా గుంతకల్ మండలంలోని 15 చెరువులకు, చెక్ డ్యాములకు నీరు అందించే పథకమునకు టెండర్లు పిలిచి, ప్రభుత్వం భూసేకరణకు నిధుల విడుదల చేయనందువలన పనులు జరగలేదు. కావున గుంతకల్ నియోజకవర్గం లోని రైతులకు నిరాశ మాత్రమే మిగిలినది. తమరు ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి మాకు మా పొలాలకు హంద్రీనీవా నుండి కృష్ణా జలాలు మళ్లించి రైతులను ఆదుకోవాలని కోరుచున్నాము

# అర్జీలను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలి





**– :జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**– అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**– :సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి**

**అంకుశం ప్రతినిధి అనంతపురం, మే,05:** అనంతపురం జిల్లా లో వివిధ నియోజకవర్గాల ప్రజల నుంచిప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుండి స్వీకరించే అర్జీలను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు.సోమవారం ఉదయం బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువుకట్ట వద్దనున్న శ్రీ అనంత షిరిడి సాయి కళ్యాణ మండపంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి తో కలిసి ప్రజల నుంచి అర్జీలను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్ఓ ఏ.మాలోల, అనంతపురము ఆర్డీవో కేశవనాయుడు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, సివిల్ సప్లైస్ డి.ఎం. రమేష్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 506 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.

**అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**:సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి**

ఈ సందర్భంగా సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. సదరు అర్జీల పరిష్కారంపై ఐ వి ఆర్ ఎస్ సిస్టం ద్వారా ప్రజల నుండి అభిప్రాయాన్ని కూడా ప్రభుత్వం తెలుసుకుంటోందన్నారు.కావున అర్జీలను సంతృప్త స్థాయిలో పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, బుక్కరాయసముద్రం తహసిల్దారు, ఎంపీడీవో ,ఆయా శాఖల జిల్లా మరియు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 05:** వేసవి దృష్ట్యా ఛాంబర్ ఆఫ్ కామర్స్, మండపేట వారి ఆధ్వర్యంలో మండపేట పట్టణంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. తొలుత మండపేట ప్రియ లాడ్జి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. సంత మార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రంను మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రు శ్రీవర ప్రకాష్ ప్రారంభించగా కొండపల్లి వారి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రంను యువనాయకులు వి.సాయి కుమార్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కాళ్ళకూరి గొల్లబాబు, సెక్రటరీ బొబ్బా రామకృష్ణ, టీడీపీ నాయకులు మల్లిపూడి గణేశ్వరరావు, కాళ్లకూరి శ్రీనివాస్, వాకచర్ల గుప్తా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, తదితర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, మెటీరియల్ మంజూరులో జాప్యం లేకుండా చూడండి

**విద్యుత్ శాఖ ఎస్.ఈ సంపత్ కుమార్ కు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్ తో ఎస్ఈ మర్యాదపూర్వక భేటీ**

**ధర్మవరంలో విద్యుత్ సమస్యలను ఎస్.ఈ దృష్టికి తీసుకెళ్లిన శ్రీరామ్**



**అంకుశం న్యూస్ అనంతపురం మే 5:** రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, మెటీరియల్ మంజూరులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని.. శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ. సంపత్ కుమార్ కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఇటీవల నూతన ఎస్.ఈ గా బాధ్యతలు చేపట్టిన ఆయన ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో రైతులు ఇప్పటికే ట్రాన్స్ ఫార్మర్లకు దరఖాస్తులు చేసుకున్నారని.. వాటిని త్వరితగతిన మంజూరయ్యేలా చూడాలన్నారు. అలాగే కండక్టర్లు, ఇతర మెటీరియల్ అందించడంలో జాప్యం ఉండకూడదన్నారు. వేసవి నేపథ్యంలో రైతులనుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల సిబ్బంది వెంటనే స్పందించేలా చూడాలన్నారు. అలాగే ధర్మవరం నియోజకవర్గంలో రైతుల సమస్యలను పరిటాల శ్రీరామ్ ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్ ఫార్మర్లు, లో వోల్టేజి, విద్యుత్ సరఫరాకు అంతరాయం వంటి అంశాల గురించి ఎస్.ఈ కి వివరించారు. ఈ సమస్యలు పరిష్కరించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు...

## రాఘవయ్య మాస్టారికి పలువురు కమ్యూనిస్టులు, ప్రజాసంఘాల నాయకుల ఘన నివాళి



**అంకుశం న్యూస్ గుంటూరు మే 5 :** పెద్దకూరపాడు మండలంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాలుగా పనిచేసి పదవీవిరమణ చేసిన ముసునూరు వీరారాఘవయ్య (99) గత నెల 23వతేదీన వయోభారంతో గుంటూరు లో మరణించారు. సోమవారం గుంటూరులో అమరావతి రోడ్డు ఫీవర్ ఆస్పత్రి వెనుక వీరారాఘవయ్య కుమారుడు, జిల్లా రైతుసంఘం నాయకుడు రమేష్ బాబు స్వగృహంలో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, పల్నాడు జిల్లాల సీపీఐ కార్యదర్శులు జంగాలా అజయ్ కుమార్, మారుతీ వరప్రసాద్, గుంటూరు నగర సీపీఐ కార్యదర్శి మాల్యాద్రి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. వి.వి. ప్రసాద్, జర్నలిస్టు యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతి రావు, ఏఐటి యుసి నాయకులు వి. రాధాకృష్ణమూర్తి, జి. సురేష్, అంజిబాబు, రేతు సంఘం నాయకులు పచ్చల శివాజీ, రంగారెడ్డి, విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డోలా రాజారెడ్డి సవాల్: అవినీతి ఆరోపణలపై చర్చకు రండి!



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 5:** ఈరోజు ఎన్డీఏ కార్యాల -యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి ఫైర్ బ్రాండ్ డోలా రాజారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఇటీవల మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి పై మరియు హరీష్ బాబు గారి పై వైసీపీ నాయకులు/కౌన్సిలర్లు చేసిన తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ, గత ప్రభుత్వంలో చేసిన అవినీతి కార్యకలాపాల గురించి తెలియజేస్తూ వారికి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వాస్తవాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం వైసీపీ నేతలు చేసిన ఆరోపణలు పాక్షికంగా కాకుండా పూర్తిగా అసత్యం," అని తెలిపారు. ఆయన స్పష్టంగా పేర్కొంటూ, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గతంలో చేసిన అవినీతి కార్యకలాపాలపై తాము ఈ నెల పదవ తేదిన జరిగే చెన్నకేశవ స్వామి రథోత్సవం దగ్గర ప్రమాణానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. "వైసీపీ నాయకులకు ధైర్యం ఉంటే, ఆరోజు రథోత్సవం వద్దకు వచ్చి ప్రజల ఎదుట నిజానిజాలను చర్చిద్దాం. ఎవరు అవినీతి చేశారో, ఎవరు అభివృద్ధికి అడ్డుకాలు వేశారు అన్నది ప్రజలే తేల్చుతారు," అని డోలా రాజారెడ్డి గారు సవాల్ విసిరారు. ఈ మీడియా సమావేశంలో ఇతర ఎన్డీఏ నాయకులు కూడా పాల్గొని, వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, కబ్జాపై నీలదీశారు.